క్లుప్తంగా

ఆర్వో ప్లాంట్ ప్రారంభం



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న లింగరాజు

హిరమండలం: మండల కేంద్రంలోని ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్‌ను జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు వై.లింగరాజు ఆదివారం ప్రారంభించారు. వేసవి దృష్ట్యా ఆశ్రమ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రతీరోజు మజ్జిగను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లింగరాజు విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో 29 సమితులు, 109 భజన మండలిలు ఉన్నాయన్నారు. వీటిని 9 జోనులగా విభజించి వాటి ద్వారా జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందన్నారు. సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరాంబ వారోత్సవాలను ప్రత్యేక వేసవి శిక్షణ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిరమండలం జోనల్ కన్వీనర్ చంటి మాస్టర్, ఆశ్రమ అధ్యక్షుడు ఎ.అబ్బాయి, కోఆర్డినేటర్ ఎస్.సాయిబాబా, మేనేజర్ జయరాం, ఆశ్రమ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు స్పీకర్ తమ్మినేని ఎన్నికల ప్రచారం

బూర్జ: మండలంలోని లక్ష్కుపురం, పనుకపర్తి గ్రామాల్లో సోమవారం ఉదయం 8 గంటలకు స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలస క్యాంప్ కార్యాలయం నుంచి సమాచారం తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు.

కుప్పిలికి కవితా పురస్కారం



పురస్కారం అందుకుంటున్న కుప్పిలి వెంకట రాజారావు

ఆమదాలవలస: రాజమహేంద్రవరానికి చెందిన సాహితీ గోదావరి సంస్థ నిర్వహించిన కవితల పోటీల్లో 110 మంది పాల్గొన్నారు. ఇందులో ఆమదాలవలసకు చెందిన కవి కుప్పిలి వెంకట రాజారావు రచించిన 'గొంతులో అపశృతి' కవితకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ పురస్కారం లభించింది. ఈ విషయాన్ని ఆయన ఆదివారం తెలిపారు. ఈ పురస్కారాన్ని ఉగాది కవి కోకిల పుస్తకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, నగదు బహుమతితో సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ సత్కరించారన్నారు. రాజమహేంద్రవరంలో కంబాల చెరువు జంక్షన్ వద్ద కోదండరామ ఆలయంలో పురస్కారం అందజేసినట్లు కుప్పిలి తెలిపారు. కుప్పిలికి పలువురు ఉపాధ్యాయులు, కవులు అభినందనలు తెలిపారు.

జగనన్న కోసం మేం సిద్ధం



కొత్తూరు: గూనభద్రలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

కొత్తూరు: వైఎస్సార్‌సీపీ ఆదేశాల మేరకు కొత్తూరు మండలంలోని గూనభద్ర ఆపోజిట్ ఆర్ఆర్ కాలనీ, మెట్టూరు బిట్-3, గులివింద లపేటతోపాటు పలు గ్రామాల్లో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు జగనన్న కోసం మేం సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్లల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించే కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ సాధుబాబు, మొజ్జాడ చక్రపాణి అందజేశారు. పేదలకు న్యాయం జరాగలంటే ఈ నెల 13 తేదీన జరుగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి శేషగిరి, సొంట్యాన తమ్మినాయుడు, వెంకటరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

10 నుంచి నీలమణిదుర్గ ఉత్సవాలు



నీలమణిదుర్గ ఆలయం

పాతపట్నం: ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు ఉత్తరాంధ్ర ఇలవేల్పు పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి 49వ వార్షిక నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓవాసుదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులుగా ఆలయానికి రంగులు వేస్తున్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఆయలంలో హోమాలు, కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

మబగాంలో ఉన్నతి పథకంలో వచ్చిన ఆటోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్(ఫైల్)



ఉన్నతిమైన ఆశయం

- ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధికి ఆటోల మంజూరు
- నున్నా వడ్డీకే రుణాలు..సులభ వాయిదాల్లో చెల్లింపులు



నరసన్నపేట: స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'ఉన్నతి' పథకం సత్ఫలితాలనిస్తోంది. అర్హులైన మహిళలు ఆటోలు కొనుగోలు చేస్తూ ఉపాధి పొందేందుకు వీలుగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తోంది. ఇప్పటికే జిల్లాలో 13 మందికి రుణాలు మంజూరు చేసి ఆటోలు సైతం పంపిణీ చేసింది.

వడ్డీలేని రుణాలు..

మహిళల ఆర్థికాభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. ఆటో కొనుగోలుకు అయ్యే ఖర్చులో లబ్ధిదారులు కేవలం 10 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం రుణాన్ని సెర్ప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ రుణానికి ఎలాంటి వడ్డీ ఉండదు. మొత్తం రుణం 48 సులభ వాయిదాల్లో చెల్లించే సౌకర్యం కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న మహిళలకు మాత్రమే ఈ పథకానికి అర్హులు.

తొలి విడతగా 13 మందికి..

జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానించగా అర్హులుగా 13 మందిని ఎంపిక చేశారు. ఈ మేరకు రుణాలు మంజూరు చేసి ఆటోలు కొనుగోలు చేయించి అప్పటి కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌తో ప్రారంభించారు. పోలాకి, జలుమూరు మండలాల్లో ఆటోలు పొందిన లబ్ధిదారులు ఆటోలను నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. ఆమదాలవలస, సారవకోట, ఎచ్చెర్ల, జలుమూరు, పోలాకి, శ్రీకాకుళం, టెక్కలి, పలాస, రణస్థలం, ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి మండలాల్లో ఒక్కొక్కరికి చొప్పున ఉన్నతి పథకంలో ఆటోలు అందజేశారు.

కుటుంబానికి అండగా..

నాలాంటి పేద ఎస్సీ మహిళకు వడ్డీ లేని రుణంతో ఆటో ఇచ్చి ఆదుకున్నారు. ఆటో బాగా నడుపుతున్నాను. ఆదాయం కూడా బాగుంది. సకాలంలో రుణం చెల్లించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చుతా.

– ఇప్పిలి దుర్గ, జలుమూరు



కుటుంబానికి దన్నుగా..



ఆటో కొనుగోలుకు రుణం ఇచ్చి ఆదుకున్నారు. చాలా ఆనందంగా ఉంది. నా కుటుంబాన్ని బాగా పోషించుకోగలననే ధైర్యం కలుగుతుంది. అధికారులు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను.

– కళింగపట్నం రవళి, బద్రి, సారవకోట మండలం

సద్వినియోగం చేసుకున్నా..

'ఉన్నతి' పథకం నాలాంటి మహిళలకు ఎంతగానో ఉపకరించింది. సాధారణంగా ఎస్సీ కుటుంబాలు ఒక ఆటో కొనుగోలు చేయాలంటే ఎంతో కష్టం. అలాంటిది వడ్డీ లేకుండా ప్రభుత్వం సెర్ప్ సహకారంతో రుణం చెల్లించి ఆటోలు కొనుగోలు చేసి ఆదుకుంది.

– కోతి రాణిపోలమ్మ, చీడివలస, పోలాకి మండలం



జీవనాధారం..

జగనన్న ప్రభుత్వం ఆటోను వడ్డీలేని రుణంతో మంజూరు చేసి ఆదుకుంది. కుటుంబ పోషణకు వీలు కలిగింది. నేనూ, సమయం ఉన్నప్పుడు మా ఆయన ఆటో తీస్తున్నాం. ఆదాయం ఆశాజనకంగా ఉంది. జగనన్న మేలు మరిచిపోలేం.

– బానాల అరుద్ర, మోదుగువలస, ఎల్ఎన్‌పేట మండలం



ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



పాతపట్నం: క్యూలో కూర్చున్న ఉద్యోగులు



ఆమదాలవలస: పోలింగ్ కేంద్రం వద్ద లైన్‌లో ఉన్న ఉద్యోగులు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో రెండో రోజు ఆదివారం పాతపట్నం నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన 1,284 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేశారు. పోలింగ్ విధుల్లో ఉన్న ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఆస్పత్రిలో (ఓపీవో)లుగా పనిచేసే ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, ఇతరులు తమ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఆర్వో ఎం.అప్పారావు, సీఐ నల్లి సాయిలు పర్యవేక్షించారు.

ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో 1,397 మంది ఉద్యోగులు ఓట్లు వేసినట్లు ఆర్వో ఎం.నవీన్ తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ఎన్నికల అధికారి గణాంకాల ప్రకారం సుమారు 2,300 మంది ఉద్యోగులు ఈ పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంది. తొలి రోజు 988 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయగా, రెండో రోజు ఆదివారం 1397 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోల్ అయిన ఓట్లును ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమలో భద్రపరిచారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

మెళియాపుట్టి: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మంచి కోసం జనరంజక పాలన అందించిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. జాడుపల్లిలోని ఓ తోటలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య అధ్యక్షతన పార్టీ నాయకులు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంచి జరిగిందని తెలియజెప్పాలన్నారు. పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలన్నారు. పార్టీ మండల నాయకుడు ఉదయ్‌కుమార్, కోప్షన్ సభ్యుడు భాస్కర్ దాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు యు.బాలరాజు, రెడ్డిక డైరెక్టర్ శశిభూషణ్ రావు, మండల కన్వీనర్ పల్లి యోగి, పార్టీ నాయకులు, యువత పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

హిరమండలం: తాగునీటి ఇబ్బందులు పడుతున్నామని హిరమండలంలోని అంబేడ్కర్‌నగర్ మహిళలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. వారం రోజులుగా కుళాయిల ద్వారా తాగునీరు సక్రమంగా సరఫరా జరగడంలేదన్నారు. పంచాయతీ సిబ్బంది సమస్యను పరిష్కరించాలని కోరారు.

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- ఆమదాలవలస, పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి

జోరుగా ఎన్నికల ప్రచారం



కొత్తూరు: ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మద్దతుగా బైక్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



కొత్తూరు: గురండిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హారతి ఇస్తున్న మహిళలు



ఆమదాలవలస: పూజారిపేటలో మహిళకు అభివాదం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: పూజారిపేటలో ప్రచారం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఆహ్వానం పలికేందుకు గురండి వద్ద సిద్ధంగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: మోట్టూరు వద్ద బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



బూర్జ: చిన్నకురింపేటలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: బలద వద్ద బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



ఆమదాలవలస: పూజారిపేటలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు హారతి ఇస్తున్న మహిళ



ఆమదాలవలస: అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమని స్పీకర్, ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు పూజారిపేటలో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిందుకే సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

బూర్జ: మండలంలోని సంకురాడ, చిన్నకురింపేట, నీలాదేవిపురం (నీలంపేట) బూర్జ గ్రామాల్లో స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కొత్తూరు: మండలంలోని గురండి, మదనాపురం, సోమరాజపురం, అంగూరు, వెంకటాపురం, వసప, కుంటిభద్ర గ్రామాల్లో పాతపట్నం నియోజవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు వేలాది బైక్‌లతో ఎమ్మెల్యేకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గురండి నుంచి పలు గ్రామాల్లో సాగింది. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

కొత్తూరు: మండలంలోని గులివిందలపేట, బలద, కొశల్యాపురంతో పాటు పలు గ్రామాల్లో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మద్దతుగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

ఆమదాలవలస రూరల్: మండలంలోని అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట పంచాయతీల్లో ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం తరుపున మాజీ ఎంపీటీసీ సభ్యుడు గురుగుబెల్లి ప్రభాకరరావు, పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస మండలంలోని వంజంగిపేట, వంజంగి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

ఎల్.ఎన్.పేట: చింతలబడవంజలో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్ర జనార్దన పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, శ్రీకాకుళం ఎంపీ పేరాడ తిలక్ తరఫున ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మెళియాపుట్టి: మండలంలోని మెళియాపుట్టి, చాపర, మర్రిపాడు-సి, పడ్డ, నేలబొంతు, పెద్దపద్మాపురం తదితర గ్రామాల్లో భారీ జనసందోహం మధ్య పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు.



ఆమదాలవలస రూరల్: శ్రీనివాసాచార్యులపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీటీసీ ప్రభాకరరావు



మెళియాపుట్టి: రెడ్డి బజార్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ



ఆమదాలవలస రూరల్: వంజంగిపేటలో ప్రచారం చేస్తున్న శ్రీరామ్మూర్తి, గోవిందరావు



బూర్జ: నీలాదేవిపురంలో రోడ్ షో నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం.



బూర్జ: నీలాదేవిపురంలో స్పీకర్ తమ్మినేని సీతారాం నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, గ్రామస్తులు



ఎల్.ఎన్.పేట: చింతలబడవంజలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు జనార్దన

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com